ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -118 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 11 ఫిబ్రవరి 2025

# స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి

**గత ప్రభుత్వ అక్రమాల్లో విచారణకు సహకరించాలి**

**ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదన్నదే లక్ష్యం**

**హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాల**

**అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి**

**చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా రుణాలు అందించాలి**

**బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి**



**అమరావతి,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి:** స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్ఎల్బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. మిగతాది 2లో...



# పరీక్షలే సర్వస్వం కాదు..

## మనం రోబోలం కూడా కాదు

**పరీక్షలను ఎదుర్కొనేలా ముందుకు సాగాలి**

**బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి**

**తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు**

**పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి:** తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు.

# వైసీపీ నేత పెద్దిరెడ్డిపై విరుచుకుపడ్డ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.!

**-రాష్ట్ర అభివృద్దే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం.**

**-లోక్ సభలో ఎంపీ పురందేశ్వరిపై వైసీపీ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

3లో





# ట్రంప్ బాటలో...

## అక్రమ వలసదారులపై యూకే ఉక్కుపాదం

**అక్రమ వలసలకు ముగింపు పలుకుతామన్న యూకే ప్రధాని**

**యూకేలో చాలా మంది అక్రమంగా పనిచేస్తున్నారని వ్యాఖ్య**

అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసింది. యూఎస్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానంలో తొలి విడతలో 104 మంది భారతీయులను వెనక్కి పంపించారు. ఇప్పుడు ట్రంప్ బాటలో యూకే కూడా పయనిస్తున్నట్టు అర్థమవుతోంది. తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఉపాధి పొందుతున్న 600 మందికి పైగా వలసదారులను యూకేలో అరెస్ట్ చేశారు. మిగతాది 2లో...

# అసెంబ్లీకి ముందే ఎమ్మెల్యేలకు శిక్షణ

## కొత్తగా ఎన్నికైన వారి కోసం అవగాహన

**శిక్షణ కార్యక్రామానికి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా రాక**

**అసెంబ్లీ రూల్స్ గురించి జగన్ తెలుసుకుంటే మంచిది**

**ఢిల్లీలో మీడియాకు వివరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి: ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎపి స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ..మిగతాది 2లో...

# క్రిమినల్ కేసులు ఉంటే ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు?

**కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు**

**ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై దాఖలైన పిటిషన్‌లో నోటీసులు**

**క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగంలో చేరేందుకు అనర్హులని పేర్కొన్న సుప్రీంకోర్టు**

**ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు అవుతారని ప్రశ్న**



2లో

# తిరుపతి లడ్డూ కేసులో సిట్ దూకుడు

**రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు**

**ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని ఆరోపణ**



తిరుమలఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి: తిరుమల కల్తీ నెయ్యి సరఫరా కేసు విచారణలో సిట్ వేగం పెంచింది. ఈ కేసులో అరెస్టయిన నలుగురు నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలను వెల్లడించింది.మిగతాది 2లో...

# సమయమివ్వండి

**సమయం కోరిన విజయమ్మ, షర్మిల...**

**జగన్ పిటిషన్ పై విచారణ వాయిదా**

**సరస్వతి పవర్ లోని తమ షేర్లను విజయమ్మ, షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ జగన్ పిటిషన్**

**కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ట్రైబ్యునల్ ను కోరిన విజయమ్మ, షర్మిల**

**తదుపరి విచారణను మార్చి 6కి వాయిదా**



**అమరావతిఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి:** సరస్వతి పవర్ కంపెనీలో తన పేరు మీద, తన భార్య భారతి, క్లాసిక్ రియాలిటీ పేరు మీద ఉన్న షేర్లను తన తల్లి విజయమ్మ, సోదరి షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని వైసీపీ అధినేత జగన్ ఎన్సీఎల్టీ (నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్)లో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని ఎన్సీఎల్టీలో గత ఏడాది ఈ పిటిషన్ జగన్ వేశారు. ఈ పిటిషన్ ను ఈరోజు ఎన్సీఎల్టీ విచారించింది.మిగతాది 2లో...

# ధర్మ పరిరక్షణపై దాడి

**అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది : పవన్ కల్యాణ్**



**అమరావతి,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి:** చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. మిగతాది 2లో...

# పరీక్షలే సర్వస్వం కాదు..మనం రోబోలం కూడా కాదు

(మొదటి పేజీ తరువాయి)

మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

# అసెంబ్లీకి ముందే ఎమ్మెల్యేలకు శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలీపై ఈ సందర్భంగా స్పందించారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు. అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం..75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు.. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు.మరోవైపు.. గత అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విచక్షణ రహితంగా మాట్లాడారు. అంతేకాదు వివిధ సభలు, సమావేశాల్లో సైతం వారు పరుష పదాలను తరచూ వినియోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై.. శాసన సభ, శాసన మండలిలో అడుగు పెట్టేవారు.. ఎంత హుందాగా ఉండాలి, ప్రజా సమస్యలపై సభలో ఏ విధంగా స్పందించాలి తదితర అంశాలను ఈ శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉందని అయ్యన్నపాత్రుడు అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారన్న ఆయన.. ఏ రూల్ ప్రకారం ఇవ్వాలి? ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. 'జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైకాపాకు లేదనేది జగమెరిగిన సత్యం. కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా!' అని చురకలంటించారు. 'అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుంది. సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుంది. వైకాపాలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలి. వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకొనే అవకాశం కల్పించాలి. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్, వైకాపా ఎమ్మెల్యేలను కోరుతున్నా. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదు' అని స్పష్టం చేశారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీలో కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. అయితే తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుంటే.. ఆ హోదా కేటాయించడం కుదరదని స్పష్టం చేశారు.ఈనేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఇటువంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్‌తోపాటు మిగిలిన 10 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు.. ఈ శిక్షణ తరగతులకు హాజరవుతారా? లేదా అనేది మరికొద్ది రోజుల్లో స్పష్టమయ్యే అవకాశముంది.

# స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి

ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కవ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.ప్రకృతి సేద్యం గేం ఛేంజర్‌బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదురాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు. ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్‌కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. '2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే




ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలి. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్ పొందడమే కాకుండా...తమ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉంది' అని సిఎం అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని...వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సీఈఓ మనిమేఖలై, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. ???వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.... ఏపీ అభివృద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు గ్రోత్ ఇంజన్‌లుగా ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 20 శాతం వృద్ధి సాధించాలని సీయం నిర్దేశిరచారు. గత ఏడాదితో పోలిస్తే కౌలు రైతులకు రుణాలు అందించడంలో పరిస్థితి మెరుగ్గా ఉంది. డ్రోన్ల వినియోగానికి బ్యాంకులు రైతులకు సహకారాన్ని అందించాలి. కౌలు రైతులకు సంబంధించి కొంతభూమిలో యజమానికి రుణం ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకులు నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని కోరుతున్నా.' అని అన్నారు. ◘

## క్రిమినల్ కేసులు ఉంటే ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు?

ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈరోజు విచారణ జరిపింది.42 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటూ అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా నివేదికను సమర్పించారు. ఈ నివేదికలో పలు కీలక అంశాలను పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు.ఈ నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగంలో చేరేందుకు అనర్హులని, అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు అవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలను కొన్ని రాష్ట్రాలు అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్రానికి, ఈసీకి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను వాయిదా వేసింది.

## సమయమివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అయితే కౌంటర్ దాఖలు చేయడనికి తమకు సమయం కావాలని విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది ట్రైబ్యునల్ ను కోరారు. దీంతో తదుపరి విచారణను మార్చి 6కి ట్రైబ్యునల్ వాయిదా వేసింది. పిటిషన్ వివరాల్లోకి వెళితే... సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ లో తనకు 51.01 వాటా ఉందని జగన్ పిటిషన్ లో పేర్కొన్నారు. భవిష్యత్తులో షర్మిలకు షేర్లను బదిలీ చేసేలా 2019 ఆగస్ట్ 31న ఒప్పందం చేసుకున్నట్టు తెలిపారు. అయితే తనకు తెలియకుండానే, బదిలీ ఫారాలు, డాక్యుమెంట్లు, సంతకాలు లేకుండానే షేర్లను బదిలీ చేసుకున్నారని చెప్పారు. ఇది కంపెనీ చట్టానికి విరుద్ధమని చెప్పారు. షేర్ల బదిలీని రద్దు చేసి తమ పేరిట ఉన్న 51.01 శాతం షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని ట్రైబ్యునల్ ను కోరారు.

## ట్రంప్ బాటలో...

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... యూకేలో అక్రమ వలసలు పెరిగాయని చెప్పారు. చాలా మంది ఇక్కడ అక్రమంగా పనిచేస్తున్నారని తెలిపారు. చట్ట వ్యతిరేక వలసలకు ముగింపు పలుకుతామని చెప్పారు. గత ఏడాది జులైలో బ్రిటన్ లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కీర్ స్టార్మర్ ప్రభుత్వం బోర్డర్ సెక్యూరిటీపై దృష్టి సారించింది. ఈ ఏడాది జనవరిలో ఇమిగ్రేషన్ అధికారులు వందల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. వీరంతా రెస్టారెంట్లు, బార్లు, కార్ వాషింగ్ కేంద్రాలు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నారు. కొన్ని క్రిమినల్ గ్యాంగ్ లు ప్రమాదకర మార్గాల్లో వీరిని యూకేకు తీసుకొచ్చినట్టు అధికారులు తెలిపారు. కొందరు ఇంగ్లీష్ ఛానల్ ను ఈదుకుంటూ దేశంలోకి వచ్చినట్టు తేలిందని చెప్పారు.

## ధర్మ పరిరక్షణపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## తిరుపతి లడ్డూ కేసులో సిట్ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

నిన్న అరెస్టు చేసిన నలుగురినీ ఏ-2 నుంచి ఏ-5గా చేర్చింది. అలాగే, ఏ-8గా వైష్ణవి డెయిరీ సీఈవో సబల్ షమీముల్లాఖాన్‌ను పేర్కొంది. అయితే, ఈ కేసులో ఆధారాలను చెరిపివేసేందుకు నిందితులు తమ ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ వెల్లడించింది. పైగా, ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారం ఇచ్చారని రిపోర్టులో తెలిపింది. బోలేబాబా డెయిరీ ఉద్యోగులను అజ్ఞాతంలోకి పంపారని సిట్ వెల్లడించింది. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలు అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడించింది. నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకున్నా ఈ రెండు డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. బోలేబాబా డెయిరీ నెయ్యిని తమ పేరు మీద తితిదేకు ఇచ్చాయనీ.. కమిషన్ తీసుకొని బోలేబాబా డెయిరీ అందించిన నెయ్యిని తితిదేకు చేరవేశాయని పేర్కొంది. నిందితులు విచారణకు సహకరించలేదని తెలిపింది. మరోవైపు, ఈ వ్యవహారంలో మిగతా వారి ప్రమేయంపై ఆరా తీస్తున్న సిట్.. కీలక ఆధారాలతో త్వరలో మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉంది. నిన్న అరెస్టు చేసిన నలుగురు నిందితులను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 11 ఫిబ్రవరి 2025

# చదరంగం పోటీలలో శాంతినికేతన విద్యార్థుల ప్రభంజనం



**ఆంధ్ర ప్రగతి నంద్యాల స్పోర్ట్స్ ఫిబ్రవరి 10:** ఈనెల 8వ తారీఖున నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ మరియు ఎన్ .ఆర్. జి చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నంద్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చదరంగ పోటీల యందు నంద్యాల శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించి పి. లక్ష్మీ చైతన్య రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా, జేసీ . సంతోష్, సి. పవన్, బి. వరుణ్, కె. ఓబులేసు, ఎస్. ఆరిఫ్ హుస్సేన్, ఎట్క. విష్ణు, ఈ. భరత్, జి. జయ కిషోర్, కె. విష్ణువర్ధన్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సంపాదించారు . ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై అర్హత సాధించినటువంటి విద్యార్థులకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల యందు పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్, ప్రిన్సిపల్ శ్రీమతి రమ్య రెడ్డి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడలో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచి ఎంతో పరిణతిని పెంపొందిస్తాయని తెలియజేశారు. ఇలాంటి క్రీడలు భవిష్యత్తులో విద్యార్థులకు ఉద్యోగాన్వేషణలో ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జి. రవికృష్ణ , ఎన్ .ఆర్ .జి .చెస్ అకాడమీ హానరబుల్ ప్రెసిడెంట్ ఎంపీ రాజేష్ , ప్రముఖ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, విద్యార్థులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరి చేత ఆల్బెండజోల్ మాత్రలను మింగించండి

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణీయా.



**ఆంధ్ర ప్రగతి సుండిపెంట/శ్రీశైలం, ఫిబ్రవరి 10:** మనం ఆనందంగా ఉండాలంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సుండిపెంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల మనకు ఎన్నో సమస్యలు శరీరంలో ఉత్పన్న మౌతాయని కావున చేతులను, గోర్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నులిపురుగులు మన కడుపులోనే ఉంటూ మనం తినే ఆహారాన్ని అవి తింటాయని తద్వారా మనకు ఆహారం ద్వారా అందవలసిన బలాన్ని అవి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మన శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల శరీరం లో జీర్ణ సమస్యలు రక్తహీనత నీరసం కలుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని ప్రధానోపాధ్యాయాలను ఆదేశించారు. జిల్లాలోని 1950 ప్రభుత్వ పాఠశాలలు, 147 జూనియర్ కళాశాలలో చదువుతున్న 4,29,000 మంది విద్యార్థులందరి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించి రక్తహీనతను అధిగమించాలన్నారు. ఈరోజు మిస్సయిన విద్యార్థులకు ఈనెల 17వ తేదీ మాప్ అప్ రౌండ్ లో కచ్చితంగా నులి పురుగుల నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, మెడికల్ అధికారులు, హై స్కూలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత పెద్దిరెడ్డిపై విరుచుకుపడ్డ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.!

**-రాష్ట్ర అభివృద్దే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం.**

**-లోక్ సభలో ఎంపీ పురందేశ్వరిపై వైసీపీ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 10: వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధారాలతో దొరికిన దొంగ అని, వందలాది ఎకరాల అటవీ భూములు ఆక్రమించారని రుజువులతో బయటపడ్డాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం ఢిల్లీ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలలో వందలాది ప్రభుత్వ, ప్రయివేట్ భూములు ఆక్రమించారని ప్రభుత్వ లెక్కలే తెలియజేస్తున్నాయని, రిజర్వాయర్ నిర్మాణం పేరుతో ప్రభుత్వ ధనం తన సొంత సంస్థ ద్వారా ధోసుకున్నాడని ప్రభుత్వ విచారణలో బయటపడిందన్నారు. పెద్దిరెడ్డి అక్రమ గ్రైనెట్ అక్రమాలు, మా రాయలసీమ పాడి రైతులను కూడా మోసం చేశారని ఆమె వివరించారు. వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన ప్రతిధీ ఆధారాలతో చూపిస్తూ తాను మాట్లాడుతున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఇదేళ్ళ అభివృద్ధిని గాలికొదిలేసి ఏడు నెలల టీడీపీ నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్దే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీ బైరెడ్డి శబరి నొక్కిచెప్పారు. పోలవరం ప్రాజెక్టును, కడపలో స్టీల్ ప్యాక్టరీని పట్టించుకోని వైసీపీ నేతలు మా టీడీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయండం పట్ల రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని, లోక్ సభలో ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరిపై వైసీపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలను ఒక మహిళా ఎంపీ గా తీవ్రంగా ఖండిస్తున్నానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఓ విలేకరి ప్రశ్నకు ఎంపీ శబరి స్పందిస్తూ ఢిల్లీలో కూర్చొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి మాట్లాడితే ఎలా తెలుస్తుందని, క్షేత్ర స్థాయిలో టీడీపీ ప్రభుత్వం గత వైసీపీ పాలనకన్నా మెరుగ్గా అభివృద్ధి చేస్తుందన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

**-ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి విధులు నిర్వహించండి.**


**-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 310 దరఖాస్తులు.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 10:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సుండిపెంట ఐటిడిఎ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజలు, చెంచు గిరిజనుల నుండి వినతులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శివప్రసాద్, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి సానుకూల దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. మండల స్థాయి అధికారులు సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రతి పారామీటర్ లో గ్రామస్థాయి అధికారులతో పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న పింఛన్ల పంపిణీ, రీ సర్వే, మ్యుటేషన్ దరఖాస్తుల క్లియరెన్స్ తదితర అన్ని పనులు ఆర్టిజిఎస్ ద్వారా ప్రభుత్వం పరిశీలిస్తోందని... అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సూచనలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులు, రీ సర్వే ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆషామాషీగా క్లియర్ చేస్తే ఒప్పుకునేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా 1500 మంది ఉద్యోగులు ఎంప్లాయిస్ హెల్త్ డేటాలో తక్షణమే నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా పనులు ప్రారంభించి పెండింగ్ లో ఉన్న రహదారి గుంతలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణాలకు అవసరమైన భూములు గుర్తించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అసంఘటిత కార్మికులను ఈ - శ్రామ్ పోర్టల్ లో నమోదు చేసే ప్రక్రియను సంబందించిన అధికారులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 310 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణ భూమి పూజ లో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 10: నంద్యాల టౌన్ 15 వ వార్డులోని ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ భూమి పూజ కు గుడి కమిటీ వారి ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. అనంతరం పూజారులు ఘనంగా స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి గుడి పునర్నిర్మానంలో భాగంగా ఈరోజు 15 వ వార్డు నందు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో 15 వ వార్డ్ ఇంచార్జ్ ఎబినేజర్ , నాగేశ్వరరావు , కౌన్సిలర్ నాగార్జున , షేక్ మున్నా , దేరెడ్డి శివనాగిరెడ్డి , అడ్వకేట్ బాబురావు , బద్రిశెట్టి రవి ,రాజు , కరీం , ఉప్పరి సురేష్ కుమార్ , డాక్టర్ సంజీవ, గోపాలకృష్ణ , వేద సాయి , స్వాములు ,అడ్వకేట్ ఖలీల్, పూల మహబూబ్ బాషా , ప్రభాకర్ , కుండ ప్రసాద్, శివ నాగిరెడ్డి , గని, శ్రీకాంత్ , దేవా మరియు ఆంజనేయ స్వామి టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు గౌరవాధ్యక్షులు బాలయ్య , పివి రామన్, ఈసుబ్బయ్య , వైస్ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్ , పి నాగరాజు, సెక్రెటరీ. కే నాగరాజు, కోశాధికారి మురళి, ఈసీ మెంబర్ భాస్కర్ రావు, రాజశేఖర్, శంకర్రావు, మణికంఠ జాయింట్ సెక్రెటరీ భరత్ , పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 10: ఫిబ్రవరి 10 న ఎక్స్ కిరణాలను కనుగొన్న జర్మన్ భౌతిక శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ఎక్స్ కిరణాలను కనుగొన్న జర్మన్ భౌతిక శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ మార్చి 27 - 1845 న జన్మించారు ఈయన జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. ప్రపంచంలో వైద్యరంగంలో రోగనిర్ధారణకు (రేడియోగ్రఫీ) మరియు రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న శాస్త్రవేత్త. ఈయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగలములోనే కాక భద్రతా రంగంలో ఉపయోగపడుతున్నాయి. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో గల ఎక్స్-కిరణాలను కనుగున్నాడు ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు నోబెల్ బహుమతి పొందాడు. ఈయన 1923 ఫిబ్రవరి 10 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను స్మరించుకుంటు వారి అడుగుజాడలల్లో నడవాలని విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాల అకాడమీ పాఠశాల

# విద్యార్థుల పోలియో అవగాహన ర్యాలీ






ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 10: నంద్యాల జిల్లా పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ వారు రోటరీ క్లబ్ నంద్యాల వారి ఆధ్వర్యంలో 10-2-2025 వ తేదీ అనగా సోమవారం పోలియో అవగాహన కార్యక్రమము 300 మంది విద్యార్థులతో ర్యాలీ స్థానిక మున్సిపల్ ఆఫీసు నుండి సంజీవ్ నగర్ మీదుగా శ్రీనివాస్ సెంటర్ వరకు చేయడం జరిగింది. ఈ ర్యాలీలో బాల అకాడమీ పాఠశాల ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ ఎం. సి. కొండయ్య గారు ఎన్.సి. మోహన్ రెడ్డి (రోటరీ క్లబ్ ప్రెసిడెంట్) ఎ.బాలకృష్ణ (ప్రధాన కార్యదర్శి) ఎ.శ్రీరామమూర్తి (మాజీ గవర్నర్) కైలాసనాథరెడ్డి మాలపాటి. రాజశేఖర్, ప్రసాద్ రెడ్డి నాగరాజురావు, తిమ్మారెడ్డి (రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల) పాల్గొని మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన శరీరాన్ని నాశనం చేసే హక్కు ఎవరిని లేదని అయితే పోలియో వైరస్ చిన్నతనంలోనే శరీరంలోకి ప్రవేశించి శాశ్వత వికలాంగులుగా చేస్తున్నది అందువలన ఈ భయంకరమైన పోలియో వైరస్ అరికట్టడానికి ప్రపంచ దేశాలన్నీ ఒకే త్రాటి మీదికి వచ్చి ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీన ప్రపంచ పోలియో దినోత్సవంగా పాటించడం జరుగుతున్నది ఇందులో భాగంగా ఈరోజు ఈ ర్యాలీని చేస్తున్నామని కలుషితమైన ఆహార పదార్థాలను తినడం వల్లనే ఈ వైరస్ వస్తుందని కావున కల్తిత ఆహార పదార్థాలను నివారించాలని రెండు సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు లేదా వ్యాక్సిన్ వేయించాలని మనమందరము కలిసి మన దేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చాలని తెలియజేశారు. ఈ ర్యాలీ కార్యక్రమం చక్కగా జరగడానికి సహకరించిన నంద్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ వారికి వారి సిబ్బందికి మరియు పెద్దలకు బాల అకాడమీ పాఠశాల ఫౌండర్ ఎం.సి. కొండయ్య కరస్పాండెంట్ రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకే పెద్దపీట..!

**-ప్రతి భక్తునికి పూర్తి సంతృప్తి దర్శనమయ్యేవిధంగా, తొక్కిసలాట లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోండి.**

**-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించండి.**

**-దేవస్థానం అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన మంత్రుల బృందం.**




ఆంధ్ర ప్రగతి
శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 10:







మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి విచ్చేసే సామాన్య భక్తులకు పెద్దపీట వేసి తొక్కిసలాట లేకుండా శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సోమవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్‌రూంలో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హోం శాఖ మంత్రి వి. అనిత, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్, ఎస్.పి. అధిరాజ్ సింగ్ రాణా గారు, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, ఉత్సవాల అధికారి చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు గార్లతో కలిసి మహాశివరాత్రి ఏర్పాట్లపై విస్తృత సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లదర్శనమయ్యేలా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పించాలని దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పలు బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, వైభవంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు గత సంవత్సరం కంటే ఈ ఏడాది 30 శాతం అధికంగా భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ మేరకు ఏర్పాట్లు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు.రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రతి భక్తునికి శ్రీస్వామిఅమ్మవార్ల అనుగ్రహం పొందేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, హోల్డింగ్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా గుర్తించి పార్కింగ్ ప్రాంతం నుండి ఉచితంగా మినీ వాహనాల ఏర్పాట్లు, దేవాలయం వద్దకు భక్తులను చేర్చేలా ఉండాలని సూచించారు. 11 రోజుల మహాశివరాత్రి కార్యక్రమాలలో క్యూ లైన్ నందు భక్తులకు పాలు, మంచినీరు, బిస్కెట్లు అల్పాహారం పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. పసిపిల్లలు కలిగిన వారికి క్యూలైన్లో ఉన్న మహిళలకు పాలు బిస్కెట్లు అందిస్తామని తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సమయాలలో 24, 25, 26,27 నాలుగు రోజులలో క్యూలైన్లలో వచ్చిన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అందజేయాలని దేవస్థానం అధికారులను మంత్రి ఆదేశించారు. ట్రాఫిక్





సమస్యలను నివారించేందుకు ఆరు డ్రోన్ కెమెరాలను పోలీసు అధికారులకు ఇచ్చేందుకు దేవదాయశాఖ సిద్ధంగా ఉందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పిని సూచించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా పర్యవేక్షించేందుక అవసరమైన మోటార్ వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 40 కి.మీ మేర పాదయాత్రతో వచ్చే భక్తులకు స్థానిక చెంచు గూడెములలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మంచినీరు, బిస్కెట్లు తదితర వాటిని ఏర్పాటు చేసుకోవాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ చెక్‌పోస్టులను, దేవదాయశాఖ చెక్ పోస్టులలో



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఉచితంగా వాహనాలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ,పోలీస్, దేవదాయ శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, ప్రముఖుల దర్శనాలకు టైంస్లాట్ ఏర్పాటు చేయాలన్నారు. ఎంఎల్ఏ సూచనలు ఆహ్వానించదగినవని అన్నారు. ఈ సమావేశానికి ముందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను విపులంగా వివరించారు. సోమవారం ఉదయం దేవదాయశాఖ కమీషనర్, రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్. చంద్రశేఖర అజాద్‌లు భక్తుల క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు, కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి


**-డాక్టర్ వెంకట్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 10: విద్యార్థులందరూ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సున్న, పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతుల శుభ్రత పాటిస్తే నులి పురుగుల వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని అన్నారు. అలాగే బహిరంగ మల విసర్జన చేయవద్దని అన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, బలహీనత, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, శారీరకంగా ఎదగకపోవడం వంటి సమస్యలు ఏర్పడుతాయని, దీని ద్వారా చదువులో వెనుక బడుతారని, భవిష్యత్తు పాడవుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రతను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ, సిహెచ్ఓ నాగ మల్లేశ్వరి, ఏఎన్ఎం దుర్గాదేవి, ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీ నరసింహ కార్పొరేట్ గ్రూప్స్ ఫైనాన్స్ ఆఫీసును ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 10: నంద్యాల పట్టణంలోని ఉప్పరిపేటకు చెందిన పసుపులేటి నారాయణ , పసుపులేటి నవీన్ రాయల్ స్థానిక పద్మావతి నగర్ రోడ్ సలీంనగర్ నందు శాంతిరాం హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నరసింహ కార్పొరేట్ గ్రూప్స్ ఫైనాన్స్ ఆఫీస్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ఫైనాన్స్ రంగంలో దినదినాభివృద్ధి చెందాలని అందరికీ మీ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు (అబ్బు) , బండారు సాయికుమార్ , పసుపులేటి పృధ్వీరాజ్ , కామిని మల్లికార్జున, బద్రిశెట్టి రవి , సుధాకర్, ఇసుక చాంద్ ,వంశీ, విక్కీ , రాజు, దిలీప్, సుభాష్, మహేష్ , దుర్గా,సుమంత్ తదితరులు.పాల్గొన్నారు.

## గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి అమోఘం

**-ఎస్టి కమిషన్ సెక్రటరీ రామశేషు**

**-ఎస్టి కమిషన్ కార్యాలయంలో ఎస్టీ కమిషన్ సభ్యుడి వడిత్యా శంకర్ నాయక్ కు సిబ్బంది అభినందనలు.**

**-శంకర్ నాయక్ ని ఘనంగా సత్కరిస్తున్న జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**

**-అభినందన సభకు హాజరైన వివిధ గిరిజన సంఘాల నాయకులు.**



ఆంధ్ర ప్రగతి విజయవాడ ఫిబ్రవరి 10: ఎస్టీ కమిషన్ సభ్యుడుగా మూడు సంవత్సరాల పదవీకాలం దిగ్విజయంగా పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న సంఘాల నాయకులు, ఎస్టి కమిషన్ సిబ్బందిరాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు పర్యటించి గిరిజన సమస్యల పరిష్కారానికి ఎస్టీ కమిషన్ సభ్యుడిగా గిరిజనులకు ఎంతో సేవ చేసి పరిష్కారం కు కృషి చేశారని కమిషన్ సెక్రటరీ రామశేషు అన్నారు.సోమవారం విజయవాడ మహానగరంలో ఎస్టీ కమిషన్ కార్యాలయంలో అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టి కమిషన్ సెక్రటరీ గ్రామ శేషు వారితోపాటు కార్యాలయం సిబ్బంది మరియు రాష్ట్రంలోని ఉన్న అన్ని గిరిజన సంఘాల నేతలు హాజరయ్యారు. అనంతరం మూడు సంవత్సరాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు పర్యటించి దిగ్విజయంగా పూర్తి కావడంతో ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ దంపతులకు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతికి సేవ చేసే అదృష్టాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలోనీ ఉన్న గిరిజన ప్రజానీకానికి ప్రభుత్వం తరఫున ఒక ప్రతినిధిగా నన్ను కేటాయించడం ఎంతో అదృష్టంగా భావించానన్నారు. అందుకని మారుమూల ప్రాంతాల్లో దట్టమైన అడవుల్లో, నల్లమల్ల అటవీ ప్రాంతంలో విస్తృతంగా పర్యటనలు చేసి గిరిజన ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి ఎన్నో పరిష్కారానికి అడుగులు వేశామన్నారు. ఈ చక్కటి అవకాశం కల్పించిన ఎస్టీ కమిషన్ సిబ్బందికి శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, ఎస్డిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాది గాని గురునాథం రాష్ట్ర యువజన




అధ్యక్షుడు హనుమంతు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు బీమా నాయక్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంజి నాయక్, కృష్ణాజిల్లా సమీర్ నాయక్, శ్రీకాకుళం జిల్లా వాబా యోగి పులివెందుల రమేష్ నాయక్, అన్నమయ్య జిల్లా లక్ష్మణ నాయక్, నంద్యాల జిల్లా సుబ్బయ్య, ఎస్టి కమిషన్ కార్యాలయం సూపర్నెంట్ చంద్రశేఖర్, విజయకుమార్, రాకేష్, ఒంగోలు జిల్లా సైదా నాయక్, ప్రకాశం జిల్లా పేరం సత్యం, మరియు ఇతర సంఘాల నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిక్షల భయం నుండి బయటపడాలి.

**-పాఠశాల విద్యార్థులకు 'పరిక్ష క్యాంపెన్ ' నిర్వహించి స్కిల్స్ నేర్పిన ఎస్ఐఒ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల
ఫిబ్రవరి 10'

పదవ తరగతి పరీక్షలు దగ్గరవుతున్న తరుణంలో విధ్యార్థులు ఫోబియో నుండి దూరం కావాలని, భయం నుండి బయటపడాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ అబ్దుల్ హఫీజ్ విద్యార్థులకు ఉద్బోధించారు. బ్రదర్ అజీజ్ తన పర్యటనలో భాగంగా నంద్యాలలో కే.ఎన్. యం



హైస్కూల్, ఉస్మానియా స్కూల్, నేషనల్ స్కూల్ , మాస్టర్ పబ్లిక్ రాయల్ స్కూల్, క్యాంపస్ స్కూల్, స్కూల్ తదితర స్కుల్స్ లో రెండు వందల స్కూల్ విద్యార్థులకు "పరిక్ష క్యాంపేన్" నిర్వహించారు. పరిక్షలకు తయారు కావడం, పరిక్షలకు వ్రాసే విధానం, పరిక్షల్లో తక్కువ సమయంలో ఎక్కువ రాయడం లాంటి కిటుకుల్లో తర్ఫీదు ఇచ్చారు. ఈ క్యాంపెయిన్ లో జోనల్ జనరల్ సెక్రటరీ హఫీజ్ తో పాటు యూనిట్ ప్రెసిడెంట్ ఇమ్దాదుల్లా క్యాంపస్ సెక్రేటర ఇర్ఫాన్, అబ్దుల్లా, ఇనాయత్ కాలేజి కరెస్పాండెన్స్, టీచర్స్ పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 11 ఫిబ్రవరి 2025

# జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ముమ్మర తనిఖీలు.

**-ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు. -అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసేందుకు విస్తృత తనిఖీలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఫిబ్రవరి 10: నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృత తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ మద్యం , పిడిఎస్ రైస్ , గంజాయి మొదలగు వాటిని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విసిబుల్ పోలీసులు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సైబర్ క్రైమ్ ,రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు



,మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో నేరనియంతరణ శాంతిభద్రతల పరిరక్షణే



లక్ష్యంగా విసిబుల్ పోలింగ్ తనిఖీలు ఆయా గ్రామాలలో పోలీసు అధికారులు వారి సిబ్బందిచే ఫుట్ పెట్రోలింగ్ నిర్వహణ.

# విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోండి

**ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 10:** మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల విద్యుత్ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం స్థానిక ఏ ఈ ప్రభాకర్ రెడ్డిని ఆదేశించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ఏఈకి సూచించారు. ఉత్సవాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండి భక్తులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ కు అంతరాయం లేకుండా చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అదనపు ట్రాన్స్ఫార్మర్లతోపాటు విద్యుత్ స్తంభాలు వైర్లు ఇతర అవసరమైన సామాగ్రి అవసరమైతే తెలియజేయాలని అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని ఏ ఈ ప్రభాకర్ రెడ్డి కి సూచించారు.



# కోనేటమ్మపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం.

**-బ్రాహ్మణ కొట్టుకూరు సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్.**

**ఆంధ్ర ప్రగతి బ్రాహ్మణ కొట్కూరు ఫిబ్రవరి 10:** నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బ్రాహ్మణ కోట్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్ కోనేటమ్మ పల్లి గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గానీ గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అటువంటి వారిపై



కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి, సైబర్ మోసాల బారిన పడకూడదని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు, మీ వ్యక్తిగత సమాచారం ఎవరితో



పంచుకోరాదని ప్రజలకు అవగాహన కలిగించారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

# గీత కులాల మద్యం షాపు ల లాటరీ విజయవంతం

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10: నంద్యాల జిల్లా లో గీత కులాల కు కేటాయించిన 11 మద్యం షాపులు (5 మున్సిపాలిటీ లు నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, డోన్ మరియు ఆత్మకూరు., 6 మండలాలు, జూపాడు బంగ్లా, పగిద్యాల, డోన్ రూరల్, ఉయ్యాలవాడ, కొత్తపల్లి మరియు పాములపాడు ) కు కలెక్టర్ కార్యాలయం లో ని విసి హాల్ నందు కలెక్టర్ ఆదేశాల మేరకు నంద్యాల డిఆర్ఓ- పర్యవేక్షణలో మరియు నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవి కుమార్ సమక్షంలో లాటరీ తీయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రత్యేక పరిశీలకులగా ఏసీ, ఎన్ఫోర్స్మెంట్, కర్నూలు హనుమంతు రావు హాజరు అయ్యారు.ఈ లాటరీ ప్రక్రియ లో విజయవంతం గా 11 షాపు ల కు 11 మందిని ఎంపిక చేయడం జరిగింది.మరో ఇద్దరు రిజర్వ్డ్ ఆర్ 1, ఆర్ 2 అభ్యర్థులు ఒక్కొక షాపుకు కూడా ఎంపిక చేశారు.విజయవంతమైన అప్లికేంట్స్ కి ప్రొవిజనల్ లైసెన్స్ అక్కడే జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ వారు ఇవ్వడం జరిగింది.



# జిల్లా కేంద్రంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్.

**-16 మోటర్ సైకిళ్ళు స్వాధీనం. -వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఫిబ్రవరి 10:నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల డి.ఎస్.పి మంద. జావలి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల పట్టణంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు ఉపయోగించి నేరస్తులు ఏదైనా నేరం చేస్తారనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని 16 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. కావున ప్రజలు ఎవరైనా నంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిళ్ళు ,ఆటో లు మరి ఏ ఇతర వాహనాలను నడపరాదని పోలీస్ వారి సూచనలను ఎవరు ఉల్లంఘించిన సదరు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# డేటా అనుసంధానం వేగవంతం చేయాలి

**శాంతిభద్రతల పరిరక్షణలో విస్తృతంగా సీసీ కెమెరాలవినియోగం**
**వాట్సాప్ గవర్నెన్స్‌లో మరిన్ని సేవలు అందుబాటులోకి రావాలి**
**ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**





**అమరావతి,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి:** ప్రభుత్వ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..అన్ని శాఖల మధ్య ఉన్న డేటాను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేసే పనుల్లో మరింత వేగం పెరగాలని సూచించారు. డేటా మొత్తం ఒక చోటుకు చేర్చి డేటాలేక్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, మెరుగ్గా అందించేందుకు వీలుంటుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్నాలజీ లాంటి సాంకేతికతలను ఉపయోగించుకుని డేటాను విశ్లేషించుకుని ఆయా శాఖల పనితీరు మెరుగుపరచడానికి దోహదపడేలా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం అందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందించగలమని, ప్రస్తుతం అందిస్తున్న సేవలతో పాటు అదనంగా ఏం అందించగలమో పరిశీలించాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించేవారికి సాంకేతిక అవరోధాలు లేకుండా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ? శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృతంగా సీసీ కెమెరాలు?రాష్ట్రంలో ఇప్పటివరకు 14,770 సీసీ కెమెరాలను వినియోగంలో ఉన్నాయని, శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరస్థులను పట్టుకోవడంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదితర సాంకేతికను ఉపయోగించుకోవాలన్నారు. నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయన్నారు. నేరం జరిగిన వెంటనే సమీప పోలీసు స్టేషన్ ఉన్నతాధికారికి అలర్ట్ మెసేజ్ వెళ్లి, నేరస్థులు పారిపోకుండా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు సహాయపడేలా రూపకల్పన చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపైన కూడా ముందుగానే నిఘా పెట్టి, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీఎస్ సీఈఓ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీజీఎస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు ఏఏ దశల్లో ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగించుకోవడానికి గూగుల్ సంస్థ సహకారం అందిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త, సీఎం కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా, జీఎస్ డబ్ల్యూ డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం మండలం సమష్యలపై పోరుబాట సాగిద్దాం :ప్రజా సంఘాలు.!



ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 10:పాణ్యం మండలంలోని విద్యారంగ , ప్రజా , రైతుల సమష్యలు పరిష్కారానికై వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు పాణ్యంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండు దగ్గర వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 48వ గంటల నిరాహార దీక్షలను
ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు , నంద్యాల పట్టణ కార్యదర్శి మహమ్మద్ లు దీక్షలను ప్రారంభించారు.ఈ దీక్షలలో సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ , సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ ఉమ్మడి జిల్లాల సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ , ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటాద్రి , ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి ధోని రాజుయాదవ్ , వికలాంగల సంక్షేమ సంఘం నాయకులు రవీంద్ర నాయక్ , వనం రాజు , ఎన్ఎస్యూఐ పాణ్యం మండల అధ్యక్షులు బత్తిని ప్రతాప్ తదితరులు దీక్షలలో కూర్చున్నారు.

# స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలది కీలకపాత్ర

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి:
స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.
సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు..
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్యసమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం (ఐవైసి) సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారీ లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే




సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఒక నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అంశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివృద్ధి, ఉత్పత్తులు, సేవల సమృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సహకార శాఖ, చేనేత, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, సహకార బ్యాంకులు, తదితర శాఖలు నిర్దేశించిన విధంగా సహకార సంఘాల అభివృద్ధికి దోహదపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

# అమెరికా బాటలోనే బ్రిటన్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులను నియమించుకునే వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసల విభాగం అధికారులు ఏకంగా 5 వేల సార్లు రెయిడ్లు నిర్వహించారని పేర్కొంది. అక్రమ వలసదారులకు పని కల్పించే నెయిల్ బార్స్, షాపులు, వేప్ షాపులు, రెస్టారెంట్లు, కార్ వాష్ షాపుల్లో మెరుపు తనిఖీలు నిర్వహించి 4 వేల అరెస్టులు చేసినట్టు పేర్కొంది. కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే అధికంగా అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. ఈ కాలంలో మొత్తం 16 వేల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించినట్టు కూడా వెల్లడించింది. అక్రమ వలసదారులను సొంత దేశాలకు తరలిస్తున్న వీడియో ఒకటి విడుదల చేద్దామని యూకే ప్రభుత్వం భావిస్తుండగా అప్పుడే విమర్శలు మొదలయ్యాయి మరోవైపు, అక్రమవలసలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరిని య్యూ హెూమ్ ఆఫీస్ మినిస్టర్ ఆంజెలా ఈగల్ సమర్థించుకున్నారు. "నిబంధనలను గౌరవించి అమలు చేసే వ్యవస్థ బ్రిటన్‌లో ఉంది. నిబంధనల అమలు అందరికీ స్పష్టంగా కనిపించడం కూడా ముఖ్యమే. యూకేపై ఆశలతో అక్రమంగా ఇక్కడకు వచ్చే వారి భవితవ్యం ఏమిటో తెలిసేలా సందేశం పంపించాలి" అని ఆమె పేర్కొన్నారు. బ్రిటన్‌లో సులువుగా బతుకుతెరువు లభిస్తుందన్న భావన అక్రమ వలసదారులను యూకేవైపు ఆకర్షిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో, అక్రమ



వలసదారులకు ఉపాధి కల్పించే సంస్థలు, వ్యాపారాలను టార్గెట్ చేస్తోంది. గతేడాది ఇంగ్లిష్ ఛానల్ దాటి 38 వేల పైచిలుకు మంది బ్రిటన్‌లో ప్రవేశించారు. ఈ ప్రమాదకర ప్రయాణంలో మరో 70 మంది అసువులు బాసారు. అక్రమ వలసల వెనకున్న క్రిమినల్ గ్యాంగులు ప్రపంచ భద్రతకు ప్రమాదమని బ్రిటన్ ప్రధాని పేర్కొన్నారు. ఈ గ్యాంగులు ఉగ్రవాదులతో సమానమని వ్యాఖ్యానించారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసే బిల్లు సోమవారం పార్లమెంటు ముందుకు రానుంది. వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలను చేర్చారు. లేబర్ పార్టీకి సభలో ఉన్న మెజారిటీ రీత్యా ఈ బిల్లు సులభంగా పాసవుతుందని అక్కడి విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మ మానవ హక్కుల సంఘాలు మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉగ్రవాద చర్యల అడ్డుకట్టు వినియోగించే కఠిన నిబంధనలు ఇతర నేరాలపై ప్రయోగించడం విపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.

# ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్ జామ్

**లక్నో:** ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న ప్రపంచంలోని అతిపెద్ద అధ్యాత్మిక కార్యక్రమాల్లో ఒకటైన మహా కుంభమేళాకు వెళుతున్నారా? అయితే జాగ్రత్త. కుంభమేళా ముగింపు తేదీ గడువు సమీపిస్తున్న తరుణంలో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ఫలితంగా కుంభమేళా జరిగే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గంలో ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

శనివారం నుంచి లక్షల వాహనాలు ప్రయాగరాజ్ వైపు మళ్లాయి. దీంతో భక్తులు త్రివేణి సంగమ్ (గంగ, యమునా, సరస్వతి నదుల సంగమం) వద్ద పవిత్ర స్నానమాచరించేందుకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. రోజుల సమయం పట్టనున్నడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో ప్రయాగరాజ్ సంగమ్ రైల్వే స్టేషన్‌ను అధికారులు శుక్రవారం వరకు మూసివేశారు.

హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ కారణంగా ముందుకు వెళ్లలేక, వెనక్కి తిరిగి రాలేక జనం అవస్థలు పడుతున్నారు. ఆకలిదప్పులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్ కదలడంలేదని, ప్రయాగ్ రాజ్ ఇంకా 300 కిలోమీటర్ల దూరం ఉందని ఓ వాహనదారుడు చెప్పారు. మరోవైపు, భక్తుల రద్దీ కారణంగా సంగం రైల్వే స్టేషన్ ను అధికారులు వచ్చే శుక్రవారం వరకు మూసివేశారు.

యూపీ సర్కారు వైఫల్యం వల్లే కుంభమేళాకు వెళుతున్న భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారని సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. హైవేపై ట్రాఫిక్ జామ్ వీడియోను షేర్ చేస్తూ... దీనికి సీఎం యోగి అసమర్థతే కారణమని మండిపడ్డారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వం విఫలమైందనే దానికి ఈ ట్రాఫిక్ జామే కారణమని అఖిలేశ్




చెప్పుకొచ్చారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటంలేదని, ఆహారం, విశ్రాంతి లేక భక్తులు నీరసించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ తరుణంలో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగీ ఆధిత్యనాథ్ సర్కార్‌పై సమాజవాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆకలి,దాహంతో ఇబ్బంది పడుతున్న భక్తులను మనవత్వంతో చూడాలి. సామాన్య భక్తులు మనుషులే కదా? వారికి కనీస సదుపాయాలు కల్పించారా? అని ప్రశ్నలు సంధించారు. అంతకుముందు కుంభమేళా ఏర్పాట్లపై అఖిలేష్ యాదవ్ ట్వీట్ చేశారు. ప్రయాగరాజ్‌లో ట్రాఫిక్ పరిస్థితి గురించి హైలైట్ చేస్తూ.. భక్తుల కోసం అత్యవసర ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయాగరాజ్ ప్రవేశం సమీపంలో నవాబగంజ్‌లో 30 కిలోమీటర్లు, గౌహానియాలో 16 కిలోమీటర్లు,వారణాసి మార్గంలో 12 నుండి 15 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఉంది. ట్రాఫిక్ జామ్ వల్ల జనజీవనం స్తంభించింది. అందుకే ఉత్తర ప్రదేశ్‌లో వాహనాలకు టోల్ ఛార్జీల నుంచి విముక్తి కల్పించాలి. తద్వారా ప్రయాణ సమస్యలు, ట్రాఫిక్ జామ్‌ను తగ్గించవచ్చు. సినిమాల్లా వినోదానికి కూడా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌ను వసూలు చేయనప్పుడు, వాహనాలకు టోల్ ఫ్రీ ఎందుకు చేయలేరు? అని పునరుద్ఘాటించారు.

# మణిపూర్‌లో కొత్త పొత్తు!

**ఇంఫాల్:** మణిపూర్ సీఎంగా బీరెన్ సింగ్ ఇలా రాజీనామా చేశారో లేదో.. ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది. మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ.. బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది. మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా చోటు చేసుకుంటున్న హింసాకాండలో భాగంగా బీజేపీకి దూరంగా ఉంటోంది ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. దాంతోనే బీరెన్ సింగ్‌కు తమ మద్దతును ఉపసంహరించుకుంది ఎన్పీపీ. బీరెన్ నాయకత్వంలో మణిపూర్ అల్లర్లు చెలరేగినట్లు ఎన్పీపీ భావించింది. ఈ నేపథ్యంలో బీరెన్‌కు మద్దతును బహిరంగంగానే ఉపసంహరించుకుంది ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లను కట్టడి చేయడంలో విఫలమైనందున బీరెన్ రాజీనామా నిన్న( ఆదివారం) చేయక తప్పలేదు.

ఈరోజు(సోమవారం) బీజేపీతో జత కట్టేందుకు ఎన్పీపీ రెడీ అయ్యింది. తాము ఎన్డీఏలో భాగమేనని,కేవలం బీరెన్ సింగ్ నాయకత్వాన్నే వ్యతిరేకించామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్పీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ నూరల్ హసన్ ఓ ప్రకటన విడుదల చేశారు.మణిపూర్‌లో తిరిగి శాంతి నెలకొనడానికి 'బీరెన్ సింగ్ రాజీనామా అనేది ఆహ్వానించదగ్గ పరిణామం. మేము ఎప్పుడూ ఎన్డీఏలో భాగమే. బీజేపీతో కలిసి పనిచేస్తాం. మళ్లీమణిపూర్‌ను గాడిలో పెడతాం' అని అన్నారు. మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యే వై కేమచంద్ర సింగ్ మాట్లాడుతూ.. సీఎం



ఎవరు అనే దానిపై హైకమాండ్ "నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. పార్టీ సభ్యులంతా తప్పకుండా బీజేపీ హైకమాండ్ నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపారు. ప్రధానంగా మణిపూర్‌లో రెండు తెగల మధ్య చోటు చేసుకున్న వైరం కాస్తా పెద్దదై అల్లర్లు చెలరేగాయన్నారు. మెయితీ తెగ, కుకీ తెగల మధ్య వైరం రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందన్నారు.

కుకీలు ఉగ్రవాదులంటూ..

2022లో మణిపూర్‌లో జరిగిన ఎన్నికల్లో సీఎంగా బీరెన్ సింగ్‌నే బీజేపీ అధిష్టానం తిరిగి నియమించిన సంగతి తెలిసిందే. అయితే 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరెన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మెయితీ%-%కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. 'ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ' అంటూ భాష్యం చెప్పారు. మెయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు.

కానీ సీఎం హెూదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. ఇరవై నెలల నుంచి మహెూగ్రంగా మండుతున్న మణిపూర్‌లో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అయినా అల్లర్లు అనేవి ఓ కొలిక్కి రాకపోవడంతో పాటు ఎన్పీపీ కూడా పట్టుబట్టుకుని కూర్చోని ఉండటంతో బీరెన్ రాజీనామా చేయకతప్పలేదు.

## యమునా శాపం తగిలింది.. అతిషితో ఎల్జీ



**న్యూఢిల్లీ:** ఎన్నికల్లో గెలిచినప్పుడు ఎవరూ కారణాలు వెతుక్కోరు. ఓటమి పాలైనప్పుడు మాత్రం అనేక కారణాలు తెరపైకి వస్తాయి. పదేళ్లకు పైగా అప్రతిహతంగా హస్తినను పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయింది. 'యమునా' నది శాపం వల్లే 'ఆప్' ఓటమి పాలైనట్టు ఢిల్లీ మాజీ సీఎం అతిషితో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అన్నట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సీఎం అతిషి తన రాజీనామాను సమర్పించేందుకు ఎల్జీని కలిశారు. ఈ సమయంలో ఎల్జీ అతిషితో మాట్లాడుతూ, యమునా నదిని శుభ్రపరచే ప్రాజెక్టును నిలిపివేయమని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాత ఇద్దరం కలిశామని, అప్పుడు యమునా శాపం గురించి ఆయనను హెచ్చరించారని, తన మాటను పెడచెవిన పెట్టారని అతిషితో సక్సేనా చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యమునా నది శాపం గురించి కేజ్రీవాల్‌ను సక్సేనా హెచ్చరించినట్టు చెబుతున్న విషయం రెండేళ్ల క్రితం నాటిది. యమునా నది పునరుజ్జీవనానికి ఎల్జీ పర్యవేక్షణలో ఉన్నత స్థాయి కమిటీని 2023 జనవరిలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. ఇందుకు తొలుత ఆప్ ప్రభుత్వం సహకరించింది. యమునా నది ఆక్రమణల తొలగించడం,11 కిలోమీటర్ల మేర శుభ్రం చేయడ జరిగింది. అయితే ఆ తర్వాత క్రమంలో ట్రిబ్యునల్ ఆదేశాలను సుప్రీంకోర్టులో ఆప్ ప్రభుత్వం సవాలు చేసింది. దీంతో ట్రిబ్యునల్ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ప్రస్తుతం రెండేళ్లుగా ఆ స్టే కొనసాగుతోంది. ఎల్జీ పర్యవేక్షణలో పనులు జరిగితే తమ ప్రభుత్వానికి క్రెడిట్ రాదనే అభిప్రాయంతోనే ఆప్ సర్కార్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందనే అపప్రదను మూటకట్టుకుంది. సుప్రీంకోర్టు రూలింగ్ తర్వాత ఒక సందర్భంలో కేజ్రీవాల్ కలిసినప్పుడు యమునా నది శాపం పెడుతుందని ఆయనను ఎల్జీ హెచ్చిరించినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి దశలో యమునా నదీ జలాల అంశం కూడా తెరపైకి వచ్చింది. 'యమున'లో విషం కలుస్తోందంటూ హర్యానా ప్రభుత్వాన్ని కేజ్రీవాల్ తప్పుపట్టడం, ఇది పెద్ద వివాదానికి దారితీయడం, ఆయన వ్యాఖ్యలపై హర్యానా ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం జరిగింది. యమునా జలాల శుద్ధీకరణకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయామని కేజ్రీవాల్ చివరకు ఒప్పుకుంటూనే, మరోసారి అధికారమిస్తే మాట నిలుపుకొంటామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ...అప్పటికే యమునా జలాల విషయంలో జరిగిన డ్యామేజీ 'ఆప్'ను ఎన్నికల ఫలితాల్లో గట్టిగా దెబ్బతీసిందని విశ్లేషకులు చెబుతున్నారు.

## ఇది సమాజం.. తలదించుకునే పనులు చేయకండి: సీఎం ఫడ్నవీస్ వార్నింగ్

**ముంబై :** భారత్‌లో ప్రముఖ యూట్యూబర్, బీర్ బైసెప్స్‌గా పాపులర్ అయిన కంటెంట్ క్రియేటర్ రణవీర్ అలహాబాదియాకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరికలు జారీ చేశారు. ఏమైనా మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఇది



సమాజం.. తలదించుకునేలా వ్యవహరించకండి అని సీఎం ఫడ్నవీస్ హెచ్చరించారు. ఇంతకి ఏం జరిగిందంటే? ఇండియాస్ గాట్ టాలెంట్‌లో యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా నోరు జారారు. దీంతో అలహాబాదియాపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇండియాస్ గాట్ టాలెంట్‌లో రణ్‌వీర్ అలహాబాదియా ఓ కంటెస్టెతో రాయలేని భాషలో ఓ జోకు వేశాడు. ఆ జోక్‌తో అలహాబాదియాతో సహా పక్కనే ఉన్న గెస్టలు, న్యాయనిర్ణేతలు సైతం పగలబడి నవ్వారు. ఆ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ కామెంట్స్ చెలరేగింది. పలువురు న్యాయవాదులు సైతం అలహాబాదియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలహాబాదియా చేసిన కామెంట్స్‌పై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు.' అలహాబాదియా చేసిన కామెంట్స్ గురించి నాకు సమాచారం అందింది. అయితే నేను ఆ వీడియోను చూడలేదు. చాలా అసభ్యకరంగా మాట్లాడారని, అలా మాట్లాడటం తప్పే అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉంటుంది. కానీ మనం ఇతరుల స్వేచ్ఛను హరించకూడదు. ప్రతి ఒక్కరికీ పరిమితులు ఉంటాయి. ఎవరైనా వాటిని దాటితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది' అని స్పష్టం చేశారు.

**అభ్యంతరకర వ్యాఖ్యలు.. యూట్యూబర్ క్షమాపణలు**

ఓ షోలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా క్షమాపణలు తెలిపాడు. నెట్టింట పెద్దఎత్తున విమర్శలు రావడంతోపాటు ముంబయిలో పోలీసు కేసు నమోదు చేశారు. హద్దులు దాటినవారిపై చర్యలు తప్పవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ హెచ్చరించిన క్రమంలో రణ్‌వీర్ అలహాబాదియా క్షమాపణలకు చెప్పక తప్పలేదు.

## కౌంటర్ రైలు టిక్కెట్ల కంటే ఆన్‌లైన్ టిక్కెట్స్ ఎందుకు ఎక్కువ రేటు.. మంత్రి క్లారిటీ

దేశంలో రైల్వే టికెట్ బుకింగ్ ప్రక్రియ గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. గతంలో ప్రయాణికులు టికెట్లను కౌంటర్ వద్ద పోటీపడి నిలబడి, కొనుగోలు చేసేవారు. కానీ ప్రస్తుతం మాత్రం డిజిటల్ వ్యవస్థ పెరగడంతో ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్ ప్రక్రియ పూర్తిగా మారిపోయింది. అయితే ఈ



కొత్త ఆన్‌లైన్ సౌకర్యం ద్వారా కౌంటర్ టిక్కెట్లతో పోల్చితే కొంచెం ఖరీదైనవిగా మారాయని, అనేక మంది ప్రయాణికులు అనుకుంటున్నారు.

**ఎందుకు ఖరీదైనవి**

కౌంటర్ ద్వారా టికెట్ తీసుకున్న ప్రయాణికులు, ఆన్‌లైన్ టిక్కెట్ల ఎక్కువ ధరలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల సంజయ్ రౌత్ (శివసేన) రాజ్యసభలో ప్రస్తావించారు. ఆయన ఆన్‌లైన్ టిక్కెట్లు, కౌంటర్ టిక్కెట్ల కంటే ఎక్కువ ధరలు ఎందుకు ఉంటున్నాయని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. ఆన్‌లైన్ టిక్కెట్లు (ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) ద్వారా మాత్రమే బుక్ చేయవచ్చు. ఇది ఒక అధికారిక వెబ్‌సైట్, యాప్. ఇది టికెట్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది. కానీ ఈ సౌకర్యాన్ని అందించడానికి చాలా ఖర్చులు చేస్తుంది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్, వెబ్‌సైట్ నిర్వహణ, సర్వర్ విస్తరణ, సెక్యూరిటీ మెజర్లు ఇలా ఎన్నో ఖర్చులు ఉంటాయి.

# సీఐడీ అధికారుల ఎదుట గైర్హాజరైన రాంగోపాల్ వర్మ

## సినిమా ప్రమోషనల్ వల్ల రాలేకపోతున్నానని వివరణ

అమరావతి,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి: గుంటూరు సీఐడీ అధికారుల ఎదుట విచారణకు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గైర్హాజరయ్యారు. సోమవారం విచారణకు రావాల్సిందిగా ఆర్జీవీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. అయితే తాను సినిమా ప్రమోషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని నిన్ననే సీఐడీకి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఆర్జీవీ తరపున అతని న్యాయవాది నాని బాబు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఎనిమిది వారాల పాటు విచారణకు హాజరుకాలేరని.. ఎనిమిది వారాల పాటు సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా సీఐడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అయితే ఈ నోటీసులపై సీఐడీ అధికారులు ఎలా స్పందిస్తారనే ఆసక్తి నెలకొంది. కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాపై సీఐడీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా ఉందని ఆర్జీవీపై ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆర్జీవీ విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు సీఐడీ కూడా



ఆర్జీవీని విచారించాలని నిర్ణయించింది. అయితే సీఐడీ విచారణకు దర్శకుడు గైర్హాజరవడంతో తదుపరి కార్యచరణ ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. సోమవారం సీఐడీ అధికారులు విచారణ కోసం డైరెక్టర్ రాంగోపాల్ వర్మను గుంటూరు సీఐడీ కార్యాలయానికి రమ్మన్నారని.. విచారణ హాజరుకావడానికి కొంత టైం అడిగామని న్యాయవాది నానిబాబు తెలిపారు. దానికి సంబంధించిన వినతి పత్రాన్ని అధికారులకు అందించామన్నారు. సీఐడీ విచారణకు హాజరుకావడానికి రాంగోపాల్ వర్మ 8 వారాలు టైం అడిగారని ఆర్జీవీ అడ్వకేట్ నానిబాబు వెల్లడించారు. కాగా.. ఇటీవల ఒంగోలు సీఐ ముందు ఆర్జీవీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై గత ఏడాది నవంబర్ 10న వర్మపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నవంబర్ 19, 25 తేదీల్లో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరుకాలేదు. పోలీస్ విచారణకు హాజరుకాకుండా కొద్ది రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందారు ఆర్జీవీ. ఈనెల 4న విచారణకు రావాలని పోలీసులు మరోసారి నోటీసులు ఇవ్వగా.. ఈనెల 7న విచారణకు హాజరయ్యారు రాంగోపాల్ వర్మ. దాదాపు 12 గంటల పాటు ఆర్జీవీ విచారణ కొనసాగింది.

# తునిలో బాలుడి కిడ్నాప్

### గాలింపు చేపట్టిన పోలీసులు

కాకినాడ,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి: కాకినాడ జిల్లాలోని తునిలో పరమేశ్ అనే బాలుడి కిడ్నాప్ తీవ్ర కలకలం రేపింది. భాష్యం స్కూల్ లో ఒకటవ తరగతి చదువుతున్న బాలుడుని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుని వెళ్లారు. ఈ రోజు ఉదయం 8 గంటలకు బాబుకి టానిక్ పట్టించాలని చెప్పి.. పాఠశాల నుంచి బయటకు తీసుకొచ్చారు సదరు దుండగులు. ఇక, మధ్యాహ్నం లంచ్ బాక్స్ పట్టుకుని స్కూల్ కి పేరెంట్స్ వెళ్లారు. పాఠశాలలో తమ కొడుకు లేకపోవడంతో ఒక్కసారిగా ఆ తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఇక, స్కూల్ మొత్తం గాలించినప్పటికి బాలుడి ఆచూకీ కనిపించకపోవడంతో పాఠశాల యాజమాన్యాన్ని



నిలదీయగా టానిక్ పట్టించాలని చెప్పి.. కొందరు వచ్చి తీసుకెళ్లారని తెలపడంతో.. తక్షణమే, తుని పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో, కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాబు ఆచూకీ కోసం గాలిస్తున్నారు.. అసలు ఎవరో తెలియకుండా స్కూల్ నుంచి బాబుని ఎలా బయటికి పంపించారని తల్లిదండ్రులు భాష్యం స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. కాగా, తుని బాలుడు కిడ్నాప్ కేసును పోలీసులు వేగవంతం చేశారు. ఇద్దరు వ్యక్తులు స్కూటర్ పై స్కూల్ కి వచ్చి బాబును తీసుకుని వెళ్లినట్టు గుర్తించారు. బాబు తండ్రికి ఆర్థిక లావాదేవీలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. బాలుడిని తీసుకుని వైజాగ్ వైపు వెళ్లినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులతో విభేదాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలోనూ ఎంక్వైరీ చేస్తున్నారు. తల్లితండ్రులు అనుమతి లేకుండా బాబుని స్కూల్ నుంచి పంపించిన టీచర్లను సైతం పోలీసులు విచారణ చేస్తున్నారు.

# పవన్ కల్యాణ్ పనితీరుతో అధికారుల్లో ఆశ్చర్యం

### కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

### జగన్ 2.0పై మాట్లాడటం దండగ : జనసేన నేత సామినేని ఉదయభాను

అమరావతిఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి: జగన్ 2.0పై మాట్లాడటం ఒట్టి దండగ అని జనసేన నేత సామినేని ఉదయభాను మాట్లాడారు. జగన్ 2.0 వ్యాఖ్యలపై తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల16న జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జనసేన విస్తృత స్థాయి సమావేశానికి అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు వస్తారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం జనసేన నేతలు సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, అక్కల గాంధీ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి ఈనెల 16వ తేదీన సమావేశంలో పాల్గొంటారన్నారు. నాగబాబు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌లు ఈ సమావేశానికి అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్లీనరీ సమావేశంలో తీసుకునే నిర్ణయాలను తరువాత తాము ఆచరిస్తామన్నారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖ పని తీరు ద్వారా దేశంలోనే ఏపీకి గుర్తింపు తెచ్చిన ఘనత పవన్ కల్యాణ్‌దని తెలిపారు. చంద్రబాబు సహకారంతో గతంలో ఎవరూ చేయని విధంగా పనులు చేసి చూపారని అన్నారు. సర్పంచ్‌లకు నిధులు ఇచ్చి వారికి ఒక గౌరవం తెచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను పట్టించుకోలేదని చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టి వారం వారం నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. నేడు సర్పంచ్‌లు అందరూ పవన్ పని తీరుకు అభినందనలు చెబుతున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సారథ్యంలో జనసేనను ప్రజలకు మరింత చేరువ చేస్తామని అన్నారు. చాలామంది వైసీపీ నాయకులు జనసేనలోకి చేరేందుకు వస్తున్నారని తెలిపారు. తనకు ఉన్న అనుభవం, పరిచయాల ద్వారా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. తన మీద పవన్ కల్యాణ్ పెట్టిన నమ్మకం నిలబెట్టేలా పని



చేస్తానని చెప్పారు. కూటమి పార్టీల నేతల మధ్య ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఇద్దరు కలిసి రాష్ట్రం కోసం పని చేస్తున్నారన్నారు. కార్యకర్తల మధ్య అక్కడక్కడ అభిప్రాయ బేధాలు ఉంటే సరి చేస్తామని తెలిపారు. వైసీపీ నుంచి చాలామంది జనసేనలోకి వస్తాం అంటున్నారని చెప్పారు. ఆయా నియోజకవర్గ నాయకులతో మాట్లాడి చేరికపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కల్యాణ్ చాలా కీలకమైన శాఖలకు మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు, అనుమతులు రావాల్సిన అంశాలు ఉంటాయన్నారు. అటువంటి కారణాల వల్ల కీలక ఫైల్స్ కొంత ఆలస్యం కావడం సహజమని చెప్పుకొచ్చారు. పవన్ పని తీరును చూసి అధికారులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఆనాడు ప్రజారాజ్యం కోసం పని చేసిన వారు చాలామంది జనసేనలోకి వచ్చారని గుర్తుచేశారు. చిరంజీవి ఒక వేడుకలో మాట్లాడిన మాటలను వక్రీకరణ చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఒకే ఆలోచనతో ప్రజలకు మంచి చేయాలని ముందుకు సాగుతున్నారన్నారు. కిరణ్ రాయల్ వ్యవహారంపై తమ పార్టీ పరంగా విచారణ జరుగుతుందన్నారు. ఆయనపై వచ్చిన అభియోగాలపై విచారణలో వాస్తవాలు తెలుస్తాయని చెప్పారు. తనకు తెలిసి కిరణ్ రాయల్‌పై కుట్రతోనే ఈ అభియోగాలు మోపారన్నారు. త్వరలోనే అన్ని విషయాలు ప్రజలకు తెలుస్తాయని సామినేని ఉదయభాను పేర్కొన్నారు.

# విజయవాడ బైపాస్‌కు వంగవీటి రంగా పేరు

## సిఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ

విజయవాడ,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి:: కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు. వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి 'వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్రబాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి వరకు..ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గ్గటెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధప్రదేశ్ రాజధాని అమరావతి అయిన తర్వాత..అటు గుంటూరు నుంచి విజయవాడ వరకు భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. అదీకాక కోల్‌కతా, చెన్నై జాతీయ రహదారి కూడా కావడంతో.. భారీ వాహనాలు సైతం విజయవాడ మహానగరం మీదగా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.లాంటి వేళ.. గుంటూరు జిల్లాలోని మంగళగిరి సమీపంలోని కాజా నుంచి గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లి వరకు ఆరు లైన్లతో జాతీయ రహదారిని నిర్మించారు. దీని వల్ల విజయవాడ మహానగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపుగా కనుమరుగుకానుంది. ఇక ఈ జాతీయ రహదారి మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాంటి సమయంలో.. ఈ రహదారికి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

# ప్రజారాజ్యంను కాంగ్రెస్‌లోకలిపారు

### జనసేనను బిజెపిలో కలిపేస్తారా - చిరంజీవి వ్యాఖ్యలపై అంబటి కౌంటర్

గుంటూరు,ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి: మెగాస్టార్ చిరంజీవి రాజకీయాలకు పనికి రారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటి ప్రజారాజ్యమే.. ఇప్పుడు జనసేనగా రూపాంతరం చెందిందని లైలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో చిరు చేసిన వ్యాఖ్యలకు అంబటి కౌంటర్ ఇచ్చారు. సోమవారం అంబటి మీడియాతో మాట్లాడుతూ.. చిరంజీవి అసలు రాజకీయాలకు పనికిరారని హాట్ కామెంట్స్ చేశారు. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసినట్లే.. పవన్ కల్యాణ్ జనసేన పార్టీని బీజేపీలో కలుపుతారా అని ప్రశ్నించారు. ప్రజారాజ్యం రూపాంతరం చెంది జనసేన అయ్యిందన్న చిరంజీవి మాటల వెనక అర్థమేంటని నిలదీశారు. జనసేనను కూడా బీజేపీలో విలీనం చేస్తారో ఒక పవన్ కల్యాణ్ చెక్ చేసుకోవాలని సూచించారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి వచ్చి మెగాస్టార్?గా పేరు పొందిన చిరంజీవి.. 2008లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. 2008లో ప్రజా రాజ్యం పార్టీ స్థాపించి రాజకీయాలు మొదలుపెట్టిన చిరు.. 2009 ఉమ్మడి ఆంధప్రదేశ్ ఎన్నికల్లో బరిలోకి దిగారు. చిరంజీవి ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేసి 18 స్థానాల్లో విజయం సాధించింది. చిరు తిరుపతి, పాలుకొల్లు రెండు స్థానాల నుంచి బరిలోకి దిగి.. తిరుపతిలో విజయం సాధించి.. పాలకొల్లులో ఓటమి పాలయ్యారు. అనంతరం జరిగిన పరిణామాలతో 2014లో ప్రజా రాజ్యం పార్టీని కాంగ్రెస్?లో విలీనం చేశాడు. కాంగ్రెస్ చిరంజీవికి కేంద్రమంత్రి పదవి కట్టబెట్టింది. ఆ తర్వాత చిరు పూర్తిగా రాజకీయాలకు దూరమై.. మళ్లీ ఇండస్ట్రీకి రీ ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం పాలిటిక్స్?కు దూరంగా ఉంటున్న మెగాస్టార్.. తాజాగా జరిగిన విశ్వక్ సేన్ లైలా మూవీ ప్రీ రిలీజ్ వేడుకలో బహిరంగంగా జై జనసేన అన్నారు. చిరంజీవి నోట జనసేన పేరు రావడంతో ఆయన మళ్లీ పొలిటికల్ రీ ఎంట్రీ ఇస్తారా అన్న చర్చలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో చిరంజీవి రాజకీయాలపై అంబటి రాంబాబు పై విధంగా వ్యాఖ్యానించారు.

# దోషులను కఠినంగా శిక్షిస్తాం

హైదరాబాద్/ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై జరిగిన దాడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రంగరాజన్‌ను ఫోన్‌లో పరామర్శించారు. దాడి వివరాలను ఆయన స్వయంగా అ డిగి తెలుసుకున్నారు.ఇలాంటి దాడులను సహించేది లేదని సిఎం స్పష్టం చేశా రు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు.చిలుకూరు బాలా జీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన ఆరుగురిని అరెస్టు చేసినట్లు రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి,ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించా రు. దాడి చేసిన ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డిని పోలీసులు ఆదివారం అరెస్టు చేయగా, మిగతా ఐదుగురిని సోమవారం ఉదయం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఖమ్మం, నిజామాబాద్‌కు చెందిన నిందితుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు యువకులు ఉన్నారు. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డి తన అనుచరులతో కలిసి చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు రంగరాజ్ వద్దకు వెళ్లాడు. తమకు ఆర్థికంగా సాయం చేయాలని,





రామరాజ్యంలో సభ్యులను చేర్పించాలని రంగరాజన్‌ను డిమాండ్ చేశారు. అందుకు ఆయన నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారు. ఎపిలోని తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, కొప్పవరానికి చెందిన వీర రాఘవరెడ్డి 2022లో రామరాజ్యంను స్థాపించాడు. స్థానికంగా మణికొండలో ఉంటున్నాడు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేశాడు. రామరాజ్యంలో చేరితే రూ.20వేలు జీతం ఇస్తానని చెప్పాడు. తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించాడు. రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమన్నాడు. ఈ నెల 6న అందరూ యాప్రాల్‌లో కలిశారు. రామరాజ్యం బ్యానర్తో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. వాటితో సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో వీరరాఘవరెడ్డి అనుచరులు 25మంది నల్ల దుస్తుల్లో చిలుకూరు వచ్చి రంగరాజన్‌పై దాడి చేశాడు. తర్వాత రంగరాజన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నారు. పరారీలో ఉన్న మిగతా వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# అమిత్ షాను కలిసిన ఆర్.కృష్ణయ్య యాదవ్

### -సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలని వినతి

ఫిబ్రవరి 10 ఆంధ్ర ప్రగతి: కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను న్యూఢిల్లీలోని కార్యాలయంలో భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమిత్ షాకు వినతిపత్రాన్ని అందజేశారు. ముందుగా పష్పగుచ్ఛాన్ని అందజేసి అమిత్ షాను శాలువాతో ఘనంగా సన్మానించారు. దాదాపు 30 నిమిషాల పాటు అమిత్ షాతో ఆయన సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతి, పాలన, రాజకీయ అంశాలపై వీరిద్దరూ చర్చించినట్టుగా తెలుస్తోంది. అనంతరం



రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేకు భారతరత్న ప్రకటించి సముచిత గౌరవం ఇవ్వాలని అమిత్ షాను కోరినట్టు తెలిపారు.





# అభిమానం వేరే..

## వ్యక్తిగతం వేరు : చిరంజీవి

విశ్వక్ సేన్ నటించిన 'లైలా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన చిరంజీవి పుష్ప-2పై కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై చిరంజీవి మాట్లాడుతూ..అభిమానం వేరు, వ్యక్తిగతం వేరు. ఓ వ్యక్తి మన మనిషి కాదని, దూరం పెట్టడం సరి కాదని చిరంజీవి వ్యాఖ్యానించారు.ఇండస్ట్రీలో హీరోలంతా ఒకటే అని, ఇండస్ట్రీలో అందరూ ఒకటే అని మేసేజ్‌ని ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మన ఇమేజ్, ఫ్యాన్ బేస్ పెరగాలంటే మనం చేసే సినిమా ఇస్తుంది తప్ప.. మనల్ని మనం దూరం చేసుకోవడం కాదంటూ హీరోలకు హితవు పలికారాయన. అలాగే 'పుష్ప 2' సినిమా పెద్ద హిట్ అయ్యింది. దానికి నేను గర్విస్తానని. ఇండస్ట్రీలో ఒక సినిమా బాగా ఆడింది అంటే ప్రతి ఒక్కరూ హర్షించాలని చిరంజీవి కోరారు.ఓ సినిమా హిట్ అయితే టే ఎంతో మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చిరంజీవి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం చిరంజీవి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

# 'జాబిలమ్మ నీకు అంత కోపమా'

## ధనుశ్ దర్శకత్వం..

తమిళ నటుడు ధనుశ్ హీరోగానే కాకుండా నిర్మాత, దర్శకుడిగానూ తన ప్రత్యేకతను చాటారు. ఆయన డైరెక్షన్ లో రూపొందిన తాజా చిత్రం 'జాబిలమ్మ నీకు అంత కోపమా'. తాజాగా మేకర్స్ ఈ మూవీ తెలుగు ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే పక్కా యూత్ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కినట్లు తెలుస్తోంది. అలాగే ఈ సినిమా ట్రయాంగిల్ లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్లు అర్థమవుతోంది. 'జాలీగా రండి.. జాలీగా వెళ్లండి' అంటూ ధనుశ్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటోంది. పావిశ్, అనికా సురేంద్రన్, ప్రియా ప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీకి జీవీ ప్రకాశ్ బాణీలు అందించారు. ఈ నెల 21న తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి సినిమాను విడుదల చేయనున్నారు.




# శ్రీవిష్ణు 'సింగిల్' గ్లింప్స్ - దరిద్రానికి దత్తపుత్రుడు

టాలీవుడ్ లో డిఫరెంట్ కథలతో ప్రయోగాలు చేసే అతికొద్ది మంది హీరోలలో శ్రీ విష్ణు టాప్ లిస్టులో ఉంటారని చెప్పవచ్చు. ఇక ఇప్పుడు తన 18వ సినిమాతో మరో డిఫరెంట్ కాన్సెప్ట్ ను హైలెట్ చేయనున్నట్లు అర్థమవుతుంది. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై కార్తిక్ రాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి నిర్మితమవుతోంది. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. 4 రోజుల ముందే 7000ం ఈ సినిమా టైటిల్‌పై క్లారిటీ ఇస్తూ స్పెషల్ గ్లింప్స్ కూడా విడుదల చేశారు. టైటిల్ పోస్టర్‌లో శ్రీ విష్ణు మాస్ లుక్‌లో కనిపిస్తారు. ఒక చేతిలో మ్యూజిక్ సిస్టమ్, మరొక చేతిలో సుత్తిల్ బాంబ్ పట్టుకుని నిలబడి ఉండటం విశేషం. ఇందులో సింగిల్ అనే స్పెషల్ ట్యాగ్ తో కనిపిస్తారని అర్థమవుతుంది. ఈ లుక్ యువతను బాగా ఆకర్షిస్తోంది. టైటిల్ గ్లింప్స్ కూడా మేకర్స్ వినోదాన్ని మేళవిస్తూ తీర్చిదిద్దారు. టైటిల్ గ్లింప్స్ లో మొదట వెన్నెల కిశోర్ 35 ఏళ్ల వయసు వచ్చినా ఎందుకు ఇంకా సింగిల్‌గా ఉన్నాడో వివరిస్తూ నవ్వులు పంచారు. దానికి కారణం దరిద్రానికి దత్తపుత్రుడు అంటూ శ్రీవిష్ణు క్యారెక్టర్ ను పరిచయం చేశారు. ఓ పార్క్‌లోకి ఎంట్రీ ఇస్తూ, మ్యూజిక్ సిస్టమ్ మోగిస్తూ, రొమాంటిక్ వాతావరణాన్ని అల్లకల్లోలం చేసినట్లు చూపించారు. ఎర్రని బెలూన్లు పేల్చడం, ప్రేమికులపై తనదైన శైలిలో వ్యంగ్యంగా వ్యవహరించడం గ్లింప్స్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆసక్తికరంగా, ఇద్దరు అమ్మాయిలు అతన్నీ ప్రేమిస్తున్నా, ఇంకా ఒంటరిగా ఉన్నట్లు చూపించారు. ఇదే సినిమాలో ప్రధాన అంశంగా కనిపిస్తోంది. ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వీరిద్దరి పాత్రలు కథలో కీలకంగా ఉంటాయని తెలుస్తోంది. శ్రీ విష్ణు తన లుక్‌ను పూర్తిగా మార్చేసి, గడ్డంతో, సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రేమను అసహ్యించుకునే ఓ సింగిల్ వ్యక్తిగా ఆయన పాత్ర వినోదాన్ని పంచనుంది. 'ఒంటరి వాడిని..' అనే సాంగ్ నేపథ్య సంగీతంగా వినిపించడం, ఈ గ్లింప్స్‌కు మరింత ఆసక్తి రేకెత్తించింది. సాంకేతిక పరంగా కూడా ఈ చిత్రం హై స్టాండర్డ్స్‌లో రూపొందుతోంది. ఆర్.వెల్‌రాజ్ అందించిన




విజువల్స్ ఎంతో కలర్‌ఫుల్‌గా, స్టైలిష్‌గా కనిపిస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా ప్రశాంతంగా సాగే లవ్ స్టోరీల కంటే మాస్ ఎంటర్టైన్మెంట్ ఎక్కువగా ఉండేలా స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. టైటిల్, గ్లింప్స్, శ్రీ విష్ణు మేకోవర్ అన్నీ యువతను ఆకట్టుకునేలా ఉన్నాయి. ప్రేమను తట్టుకోలేని ఓ యువకుడి కథను వినోదంతో మిక్స్ చేస్తూ దర్శకుడు కార్తిక్ రాజు తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త ఫీల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరి సినిమా రిలీజ్ సమయానికి ఎలాంటి హైప్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# మా సినిమాను చంపకండి



లైలా మూవీ ప్రీ-రిలీజ్ ఫంక్షన్‌లో నటుడు థర్టీ ఇయర్స్ పృథ్వీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారాయి. ఆయన చేసిన కామెంట్స్ రాజకీయంగా దుమారం రేపాయి. దీనివల్ల సినిమా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వాల్సింది పోయి, BoycottLaila అనే హ్యాష్‌ట్యాగ్ వైరల్ అవుతోంది. సినిమా యూనిట్ ఈ వివాదంపై స్పందిస్తూ, తమకు ఈ వ్యాఖ్యలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ప్రత్యేకంగా ప్రెస్ మీట్ కూడా నిర్వహించారు.నిర్మాతలు సాహు గారపాటి, హరీష్ పెద్ది ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈవెంట్‌లో నటుడు పృథ్వీ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆయన వ్యక్తిగత అభిప్రాయాలు. అవి మా సంస్థ లేదా మా చిత్రబృందం అభిప్రాయాలను ప్రతిబింబించవు. మా సినిమా కేవలం వినోదానికి మాత్రమే. మేము ఏ విధమైన రాజకీయ అంశాలను ప్రోత్సహించము. అందరూ సినిమాను సినిమా కోణంలోనే చూడాలని మనవి." అని వారు తెలిపారు.ఇక మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, పృథ్వీ మాట్లాడుతున్న సమయంలో తాము అక్కడ లేమని చిరంజీవిని స్వాగతం చెప్పేందుకు బయటికి వెళ్లగా, ఆ సమయంలోనే పృథ్వీ ఈ వ్యాఖ్యలు చేశారని నిర్మాతలు వివరించారు. "మా కంట్రోల్‌లోనే అన్నీ జరుగుతాయి అని చెప్పలేం. ఈవెంట్‌లో ఎవరు ఏం మాట్లాడతారో ముందుగా చెప్పడం కష్టం. అందుకే ఇలాంటి అనవసరమైన వివాదాల వల్ల మా సినిమాను దెబ్బతీయొద్దని మనవి." అని యూనిట్ అభిప్రాయపడింది.ఈ విషయంపై హీరో విశ్వక్ సేన్ కూడా స్పందిస్తూ, "మా ఈవెంట్‌లో జరిగిన దానికి మేము బాధ్యత వహించలేం. సినిమా మాకు ప్రాణం. ఎవరో ఒకరు పొరపాటు చేస్తే అందరూ బాధితులుగా మారాలా? సినిమా కోసం ఎంతో కష్టపడ్డాం. దయచేసి సినిమా కోసం మేము వేసిన శ్రమను అర్థం చేసుకోండి. సినిమాను చంపకండి" అంటూ విజ్ఞప్తి చేశాడు. విశ్వక్ చేసిన వ్యాఖ్యలపై అతని ఫ్యాన్స్ తో పాటు నెటిజన్లు కూడా పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.ఇక ఈ వివాదంపై యూనిట్ సభ్యులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి క్లారిటీ ఇవ్వడం మెచ్చుకోదగిన విషయం. సినిమా ప్రపంచానికి సంబంధించినదే, అయితే రాజకీయాలకు దూరంగా ఉంచాలని చిత్రబృందం కోరుతోంది. కానీ బాయ్‌కాట్ లైలా ట్రెండ్ ఎలా మారుతుందనేది వేచిచూడాలి. మొత్తానికి, అనుకోకుండా వచ్చిన ఈ వివాదం లైలా చిత్రానికి ప్రమోషన్ కల్పించిందా? లేక ప్రతికూలతను తెచ్చిపెట్టిందా? అనేది సినిమా విడుదలైన తర్వాతే స్పష్టమవుతుంది. ఫిబ్రవరి 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది, విడుదలకు ముందు ఇలాంటి వివాదాలు ముగిసేలా చూడాలని యూనిట్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

# హీరోయిన్‌కి ప్రియుడు కావలెనట..!

పదేళ్ల క్రితం రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సీరత్ కపూర్. బాలీవుడ్‌కి చెందిన ఈ అమ్మడు టాలీవుడ్‌లో మొదట్లో వరుసగా సినిమాల్లో నటించింది. కపూర్ బ్యూటీ అనే ట్యాగ్‌తో టాలీవుడ్‌లో మంచి ఆఫర్లు దక్కించుకుంది. కానీ ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేక పోవడంతో ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్‌గా వార్తల్లో నిలిచే సీరత్ కపూర్ అడపా దడపా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు హైదరాబాద్‌లో సందడి చేసింది. కరోనా సమయంలో నేరుగా ఓటీటీలో వచ్చిన 'కృష్ణ అండ్ హిజ్ లీల' సినిమాను థియేట్రికల్ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. త్వరలో 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్‌తో థియేటర్‌ల ద్వారా రాబోతున్న సినిమా ప్రమోషన్ కోసం సీరత్ కపూర్ మీడియా ముందుకు వచ్చింది. సిద్దు జొన్నలగడ్డకు జోడీగా సీరత్ కపూర్ ఆ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. సినిమాను థియేటర్‌లో చూడటం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని సీరత్ కపూర్ చెప్పుకొచ్చింది. అదే సమయంలో మీడియా వారు.. ఈ వాలెంటైన్స్ డే ప్లాన్ ఏంటి అని ప్రశ్నించిన సమయంలో సరదా సమాధానం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. వాలంటైన్స్ డే ప్లాన్స్ ఏం లేవని, ప్రస్తుతం తాను సింగిల్‌గా ఉన్నాను. మింగిల్ కావడానికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చింది. వాలంటైన్స్ డే రోజు ఎవరైనా రోజా ఫ్లవర్ ఇస్తే తీసుకోవడానికి రెడీ అన్నట్లు చెప్పుకొచ్చింది. సింగిల్‌గా ఉన్న సీరత్ కపూర్ వచ్చే వాలంటైన్స్ డే వరకు అయినా మింగిల్ కావాలని కోరుకుంటున్నాం అంటూ సోషల్ మీడియా ద్వారా చాలా మంది ఆమె అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ లో ఎక్కువ శాతం మంది సింగిల్‌గా ఉండరు. రహస్య ప్రేమాయణం సాగిస్తూ ఉంటారు. కానీ సీరత్ కపూర్ మాత్రం సింగిల్ అని క్లీయర్‌గా చెప్పేసింది.



# చైతన్యను చూస్తుంటే గర్వంగా ఉంది : నాగార్జున

తండేల్ మూవీ హిట్ కావడంపై అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. నాగ చైతన్యను చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందని ఆయన ఆ పోస్టులో రాసుకొచ్చారు. తండేల్ సినిమా విజయం సాధించడంపై చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో ఈ మేరకు ఆ పోస్టులో.. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశాను. తండేల్ సినిమా మాత్రమే కాదు, నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం అని నాగ చైతన్యను మెచ్చుకున్నారు. అక్కినేని అభిమానులు అంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారని తెలిపారు. ఫ్యాన్స్ ప్రేమకు, సపోర్టుకు ధన్యవాదాలు అని చెప్పారు. అలానే సాయి పల్లవిపై కూడా ప్రశంసలు కురిపించారు. దేవిశ్రీ ప్రసాద్ నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, 'తండేల్' టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసుకు కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్థుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారని అంటున్నారు. సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లెవెల్‌కు తీసుకువెళ్లారని చెబుతున్నారు. క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటన అందర్నీ కత్తిపడేసిందని కితాబు ఇస్తున్నారు. చందు మొండేటి డైరెక్షన్, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం నెక్స్ట్ లెవెల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# జైల్‌లోనే హాయిగా నిద్రపోయా : సల్మాన్‌ఖాన్



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన మేనల్లుడు అర్హాన్ ఖాన్ తో కలిసి దంబ్ బిర్యానీ ఓ పోడ్ కాస్ట్ లో సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు. ఇందులో సల్మాన్ తన జైలు జీవితం, వ్యక్తిగత జీవితం, వృత్తి జీవితంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నేను సాధారణంగా రోజుకు 2 గంటలు నిద్రపోతా. ఎప్పుడో నెలకోసారి 7గంటలు నిద్రపోతా. షూటింగ్స్ టైమ్ లో ఐదు నిమిషాలు బ్రేక్ దొరికినా కుర్చీలోనే నిద్రపోతాను. సినిమా షూటింగ్స్ , ఖాళీగా ఉన్నప్పుడు చాలాసేపు నిద్రపోతా. జైలులో ఉన్నప్పుడు హాయిగా కావాల్సినంత సమయం నిద్రపోయా. జైలులో నాకు చేయడానికి పని లేదు. అందుకే నిద్రపోయోవాడ్ని " అని సల్మాన్ ఖాన్ చెప్పుకొచ్చారు. "చాలా మంది తాము అలసిపోయాం అని నిద్రపోతారు. కానీ మీరు ఎంత అలసిపోయినా ఎప్పుడూ నిద్రపోవద్దు. ఏదైనా పని చేయడం ప్రారంభించండి. అప్పుడు నిద్ర దానంతట అదే వస్తుంది." అని సల్మాన్ ఖాన్ వివరించారు.